దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

కడ్తాల్ : మైసిగండిలోని ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మ వారు

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 15: దేవీ నవరాత్రోత్సవాలు షాద్‌నగర్ పట్టణంలో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలత్రిపురాసుందరీదేవిగా దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు బాలత్రిపురాసుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మున్సిపాలిటీలోని పెద్ద జానమ్మపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు స్వర్ణకవచాలంకరణ దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమార్చన చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కడ్తాల్ : మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గల రామాలయ, శివాలయంలో కొలువైన అన్నపూర్ణేశ్వరీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మ వారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మ వారు బాలత్రిపురా సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శిరోలీపంతూ నాయక్, నిర్వాహకులు రామావత్ భాస్కర్‌నాయక్, అరుణ్ కుమార్, ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

యాచారం : మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాలను విద్యుత్ దీపాలు తదితర వాటితో అందంగా తీర్చిదిద్దారు.

యాచారం : మల్కీజ్‌గూడాలో దుర్గామాత వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కూరగాయలను విక్రయించే వారికి క్యాష్ బ్యాగులను అందజేస్తున్న వాసవీక్లబ్ గవర్నర్ భాస్కర్‌గుప్తా

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 15: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని వాసవీక్లబ్ గవర్నర్ భాస్కర్‌గుప్తా అన్నారు. వాసవీక్లబ్స్ ఇంటర్‌నేషనల్ వీసీ గోల్డెన్‌స్టార్ కేసీజీఎఫ్ లెజెండ్స్ హైదరాబాద్ అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో కూరగాయలను విక్రయించే వారికి డబ్బులను దాచుకోవడానికి క్యాష్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ మల్లికార్జునరావు, జోన్ చైర్మన్ కవిత, సభ్యులు శ్రీనివాసులు, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎల్ ఈడీ లైట్లు అందజేత

షాబాద్, అక్టోబర్ 15: మండల పరిధిలోని సర్దార్‌నగర్ శివాలయానికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగు ఎల్ఈడీ లైట్లను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మునగపాటి నర్సింహులు ఆదివారం అందజేశారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, వీరేశం పంతులు, గ్రామస్తులు కుమార్, అశోక్, రఘు, శశాంక్‌రెడ్డి, నితిన్, ఉదయ్, హర్షిత్, సాత్విక్, అనిరుద్ తదితరులున్నారు.

13క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

యాచారం, అక్టోబర్15: అక్రమంగా తరలిస్తున్న 13క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ రామాంజనేయులు కథనం ప్రకారం..కడ్తాల్ మండలం ఎక్వాయపల్లి గ్రామానికి చెందిన చెందిన జనిగల మహేశ్ ప్రజల నుంచి గత కొంతకాలంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నాడు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తక్కళ్లపల్లికి తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఫార్మాసిటీ పోలీసులు మేడిపల్లిలో పట్టుకున్నారు. వారి నుంచి 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆటోలను సీజ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ప్రచార జయభేరి సభ

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, అక్టోబర్ 15: అసెంబ్లీ జయభేరి సభ సోమవారం కడ్తాల్ మండలం ఆన్మాస్‌పల్లి దేవాలయం దగ్గర ప్రారంభమవుతుందని.. ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. అనంతరం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చి భవిష్యత్ ఎన్నికల ప్రణాళికలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

కసిరెడ్డిని అడుగడుగునా నిలదీయాలి

నియోజకవర్గానికి చెందిన కసిరెడ్డి నారాయణరెడ్డికి సీఎం కేసీఆర్ నమ్మకంతో రెండు సార్లు ఎమ్మెల్సీ పదవి ఇస్తే..కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేసి వెన్నుపోటు పొడిచాడన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నారాయణరెడ్డిని అడుగడుగగునా నిలదీయాలని పిలుపు నిచ్చారు. మొన్నటి వరకు కేసీఆర్ గొప్ప నాయకుడు, బీఆర్ఎస్ అంటే అభివృద్ధి అని చెప్పి.. కండువా మారగానే విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

బీఆర్ఎస్‌ది పేదల మేనిఫెస్టో

ఆదిబట్ల, అక్టోబర్ 15 : బీఆర్ఎస్‌ది పేదల మేనిఫెస్టో అని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కోరే కళమ్మ, కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి కావాలంటే ఇబ్రహీంపట్నంలో కిషన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని వారు కోరారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

బడంగ్‌పేట్/ఆర్కేపురం, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ మాట్లాడుతూ.. పేద వర్గాలకు వరాల జల్లులాంటి మేనిఫెస్టో విడుదల చేసిన నేపథ్యంలో విపక్ష పార్టీల వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో మారోజు రామాచారి, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి లింగస్వామిగౌడ్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, వల్లూరి రమేశ్, కంచర్ల శేఖర్, ముచింతల జగన్, వాజీద్ పటేల్, గిరినంధన్‌గౌడ్, అనురాధ, పొద్దుటూరి శ్రీనివాస్‌గుప్తా, అల్లావుద్దీన్‌పటేల్ తదితరులు ఉన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

సరూర్‌నగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి మేనిఫెస్టోతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరిగేవిధంగా ఉందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయని చెప్పారు.

మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

కనకమామిడిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

మొయినాబాద్, అక్టోబర్ 15 : చేవెళ్ల గడ్డ మీద బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవరంపల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నక్కలపల్లి, తోలుకట్టా, ఎతుబార్‌పల్లి, కనకమామిడి గ్రామాల్లో పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలను ఆకర్షించే విధంగా ఉన్నదన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తుగడలు వేసినా, వారికి గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచ్ స్వప్న, తోలుకట్టా సర్పంచ్ శ్రీనివాస్ , కనకమామిడి సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీటీసీ రవీందర్, కో ఆప్షన్ సభ్యుడు బిలాల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేశ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, సుధాకర్ , రాంరెడ్డి, బాలు, నవీన్, కాంతారెడ్డి, ముజ్జు, ఎంఎస్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా జోనల్ స్థాయి క్రీడలు

మొయినాబాద్, అక్టోబర్ 15 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని 11 పాఠశాల, కళాశాలల విద్యార్థులు 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన క్రీడలు ఉత్కంఠ భరితంగా సాగాయి. గెలుపు కోసం ఇరుజట్ల క్రీడాకారులు చెమటోర్చారు. నేటితో క్రీడలు ముగియనున్నాయి.

రన్నింగ్‌లో పోటీ పడుతున్న క్రీడాకారులు

శివసాయి నగర్ కాలనీ కమిటీ ఎన్నిక

తుర్కయాంజాల్, అక్టోబర్ 15 : మున్సిపాలిటీ పరిధి శివసాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శశివర్ధన్, రామస్వామి, కసిరెడ్డి గోపాల్‌రెడ్డి, అధ్యక్షుడిగా వంగూర్ మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా జంగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మంగా నాయక్, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా హన్మంత్, ఉప ప్రచార కార్యదర్శిగా సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, నారాయణరెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, వినోద్, వెంకటేశ్, సృజనలను ఎన్నుకున్నారు.

ఎన్నికైన కాలనీ కమిటీ కార్యవర్గం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కడ్తాల్, అక్టోబర్ 15 : మండల పరిధిలోని గడ్డమీది తండా గ్రామ పంచాయతీలో వారం రోజుల క్రితం ఇస్లావత్ పత్తి అనారోగ్యంతో మృతి చెందింది. తండావాసుల ద్వారా విషయం విషయం తెలుసుకున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆదివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణ ట్రస్టు తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమణ, వార్డు సభ్యులు సోమ్లానాయక్, రవి, నాయకులు పంతూ, సురేశ్, బాలు, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

HIGH COURT JUDICATURE FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD

CRL.P.NO. 5497 of 2023

Between:

Mohammad Irfan Shaik ... Petitioner

AND

1.The State of Telangana, Station House Officer, W.P.S.Adibhatla, Rep.by its Public Prosecutor, High Court, at Hyderabad, and another ... Respondents

To

(R-2)

Ananya Sarkar,D/o.Arun Sarkar, R/o. TISS College Hostel Building, Bramhanapally Village,Abdullapurmet Mandal, Ranga Reddy District.

Whereas, the above Quash Petition in Crl. P.NO. 5497 OF 2023, The Hon'ble High court pleased to ordered substituted service to serve the notices to you and post the mater for your appearance on 15-11-2023.

Therefore, pleased take notice that the Quash Petition in Crl.P.No.5497/2023, is posted for your appearance, and you are required to be present in the Hon'ble High Court, either in person or through a counsel, when the matter is posted i.e. on 15-11-2023 at 10.30 A.M. failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

Sd/- **Mr.D.SUDARSHAN REDDY, J.VENUGOPAL REDDY**

Advocates,

Moosarambagh, Gyandeeptowers, Opp:More supermarket, Hyderabad-36.

Cell: **98480-22581**